# ఆగస్టు 15 లోగా

# 10 లక్షల జాబ్స్

## ప్రతి నెలా మూడో వారంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్: కిషన్‌రెడ్డి



బీజేపీ స్టేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

- మోడీని విమర్శించడం అంటే సూర్యునిపై ఉమ్మేసినట్లే
- కేటీఆర్ లా తండ్రిని అడ్డం పెట్టుకొని నేను మంత్రిని కాలేదు
- కేటీఆర్ కాదు.. కేసీఆరే రాజీనామా లేఖతో ముందుకొస్తే కేంద్ర నిధులపై చర్చకు రెడీ

**హైదరాబాద్, వెలుగు:** ఈ ఏడాది ఆగస్టు 15లోపు 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. కేంద్రం మొత్తం 10 లక్షల ఉద్యోగ ఖాళీలను గుర్తించిందని చెప్పారు. ప్రతి నెల లక్ష ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా.. ప్రతి నెల మూడో వారంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించారు. ఈవిధంగా ఇప్పటికే లక్షా యాభై వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. శనివారం బీజేపీ స్టేట్ ఆఫీసులో కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వివిధ శాఖల్లో భర్తీ అయిన వారికి అపాయింట్ మెంట్ లెటర్స్ ను కేంద్ర హౌజింగ్, అర్బన్ శాఖ మంత్రి కౌశల్ కిశోర్ తో ఈ నెల 25 న ఇప్పించనున్నట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ఉద్యోగాలు అంటే ప్రభుత్వ ఉద్యోగాలు కాదని, ఉపాధి కల్పన అని స్పష్టం చేశారు. 2024 లో దేశంలో మరో 9 ఎయిమ్స్ హాస్పిటల్స్ అందుబాటులోకి వస్తాయన్నారు. తెలంగాణలో ఫ్లోరోసిస్ నిర్మూలన కోసం రూ. 800 కోట్లు, నేషనల్ హెల్త్ మిషన్ కింద మరో రూ.5 ,550 కోట్లను ఇచ్చామని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణలో అమలు చేస్తామని చెప్పి.. ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు.

**ప్రధాని కావాలని కలలు కంటున్న కల్వకుంట్ల కుటుంబం**

"ప్రధాని కావాలని కల్వకుంట్ల కుటుంబం కలలు కంటోంది. సెక్రటేరియట్ కు రాని పీఎం ఉండాలి. దేశ ప్రజలను కలువని పీఎం రావాలి. దేశానికి మహిళా మంత్రి లేని క్యాబినెట్ ఉండాలి. కల్వకుంట్ల కుటుంబానికి చెందిన వ్యక్తి ప్రధాని అయి ఇంట్లోనే కూర్చొని దేశవ్యాప్తంగా అన్ని రకాల వ్యాపారాలు చేయాలి. అందుకే దేశంలో అత్యధిక మెజార్టీ ఎంపీ సీట్లను బీఆర్ఎస్ గెలవాలి"అని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం జరిగే 'వందే భారత్' రైలు ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ ను కేంద్రం ఆహ్వానించిందని, హాజరవడం అనేది కేసీఆర్ విజ్ఞతకే వదిలేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఈ రైలును వర్చువల్ గా ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. ఈసందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే సభకు తరలిరావాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### చదువుకున్న అజ్ఞాని కేటీఆర్

ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ప్రధాని మోడీని కేటీఆర్ విమర్శించడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మోడీని విమర్శించడం అంటే సూర్యునిపై ఉమ్మేసినట్లేనని హెచ్చరించారు. "కేటీఆర్ లా తండ్రిని, కుటుంబాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యేనో, మంత్రినో కాలేదు...కింది స్థాయి నుంచి కష్టపడి ఈ స్థాయికి వచ్చాను"అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. "కనీస గౌరవ మర్యాదలు లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేటీఆర్ చదువుకున్నోడు..విజ్ఞానవంతుడని అనుకున్నాను. కాని కేసీఆర్ కన్నా దిగజారి మాట్లాడుతుండు. మిడి మిడి జ్ఞానంతో తప్పుడు విమర్శలు చేస్తున్న కేటీఆర్ కు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు" అని ఆయన తేల్చి చెప్పారు. చదువుకున్న అజ్ఞాని కేటీఆర్ అని ధ్వజమెత్తారు. కేటీఆర్ కాదు...కేసీఆరే రాజీనామా లేఖతో ముందుకు వస్తే కేంద్రం తెలంగాణకు ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఇంతకు ముందు తమ పార్టీ అధ్యక్షుడు కూడా చెప్పారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# కేటీఆర్‌వి దిగజారుడు మాటలు

**నేను తండ్రిని అడ్డం పెట్టుకొని రాజకీయాల్లోకి రాలేదు**

**రాజీనామా పత్రాన్ని రాసుకొని వస్తే చర్చకు సిద్ధం**

**సంక్రాంతి కానుకగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్**

**ప్రెస్ మీట్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**


మాట్లాడుతున్న కిషన్ రెడ్డి

**దిశ, డైనమిక్ బ్యూరో:** మంత్రి కేటీఆర్.. తండ్రి సీఎం కేసీఆర్ కంటే దిగజారి మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. నిధుల కేటాయింపుల్లో కేంద్రం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని.. తన లెక్కలు తప్పని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ చేసిన సవాల్‌పై కిషన్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. కేసీఆర్‌తో రాజీనామా పత్రాన్ని రాయించుకుని కేటీఆర్ వస్తే చర్చకు తాను సిద్ధం.. అని స్పష్టం చేశారు. కేటీఆర్ మాదిరిగా తాను తండ్రిని అడ్డం పెట్టుకుని రాజకీయాల్లోకి రాలేదని కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ స్టేట్‌మెంట్స్‌ను తెలంగాణ ప్రజలు పట్టించుకోవడం లేదని చురకలంటించారు. శనివారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కుర్ కురే పంపిణీపై కేటీఆర్ మాట్లాడటం అనాథ చిన్నారులను అవమానించడమే అవుతుందన్నారు. భారతదేశం ఆఫ్ఘనిస్థాన్‌గా మారుతుందని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు దేశ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. రాజకీయాల కోసం మమ్మల్ని తిట్టండి.. కానీ దేశ ప్రతిష్ఠను మాత్రం దిగజార్చవద్దని సూచించారు. మలక్‌పేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఇద్దరు బాలింతల మృతిచెందడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తంచేశారు.

## సీఎం వస్తారనే భావిస్తున్నాం..

ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి కానుకగా ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ వందే భారత్ రైలును ప్రారంభించబోతున్నట్లు కిషన్ రెడ్డి చెప్పారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రధాని ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ఈ రైలును ప్రారంభిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రొటోకాల్ ప్రకారం సీఎం కేసీఆర్ సహా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు అందరికీ ఆహ్వానాలు పంపామన్నారు. సీఎం కేసీఆర్ ప్రారంభోత్సవానికి వస్తారనే భావిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దేశంలో 5 వందే భారత్ రైళ్లను ప్రారంభించగా రేపు ప్రారంభించబోయేది ఆరవది అని చెప్పారు. దేశ వ్యాప్తంగా మొత్తం వంద వందేభారత్ రైళ్లను నడపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు. సికింద్రాబాద్-విశాఖ పట్నం మధ్య 22 రైల్వేస్టేషన్లలో నేడు ఒక్కరోజు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగుతుందని తెలిపారు. ఏటా 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నదని, ఇప్పటికే లక్షా50 వేల ఉద్యోగాల భర్తీ చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఈ నెల 20న అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేస్తామన్నారు.

# ఆగస్టు 15 లోగా

# 10 లక్షల జాబ్స్

## ప్రతి నెలా మూడో వారంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్: కిషన్‌రెడ్డి



బీజేపీ స్టేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

- మోడీని విమర్శించడం అంటే సూర్యునిపై ఉమ్మేసినట్లే
- కేటీఆర్ లా తండ్రిని అడ్డం పెట్టుకొని నేను మంత్రిని కాలేదు
- కేటీఆర్ కాదు.. కేసీఆరే రాజీనామా లేఖతో ముందుకొస్తే కేంద్ర నిధులపై చర్చకు రెడీ

**హైదరాబాద్, వెలుగు:** ఈ ఏడాది ఆగస్టు 15లోపు 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. కేంద్రం మొత్తం 10 లక్షల ఉద్యోగ ఖాళీలను గుర్తించిందని చెప్పారు. ప్రతి నెల లక్ష ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా.. ప్రతి నెల మూడో వారంలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించారు. ఈవిధంగా ఇప్పటికే లక్షా యాభైవేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. శనివారం బీజేపీ స్టేట్ ఆఫీసులో కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వివిధ శాఖల్లో భర్తీ అయిన వారికి అపాయింట్ మెంట్ లెటర్స్ ను కేంద్ర హౌజింగ్, అర్బన్ శాఖ మంత్రి కౌశల్ కిశోర్ తో ఈ నెల 25 న ఇప్పించనున్నట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ఉద్యోగాలు అంటే ప్రభుత్వ ఉద్యోగాలు కాదని, ఉపాధి కల్పన అని స్పష్టం చేశారు. 2024 లో దేశంలో మరో 9 ఎయిమ్స్ హాస్పిటల్స్ అందుబాటులోకి వస్తాయన్నారు. తెలంగాణలో ఫ్లోరోసిస్ నిర్మూలన కోసం రూ. 800 కోట్లు, నేషనల్ హెల్త్ మిషన్ కింద మరో రూ.5 ,550 కోట్లను ఇచ్చామని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తెలంగాణలో అమలు చేస్తామని చెప్పి.. ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు.

**ప్రధాని కావాలని కలలు కంటున్న కల్వకుంట్ల కుటుంబం**

"ప్రధాని కావాలని కల్వకుంట్ల కుటుంబం కలలు కంటోంది. సెక్రటేరియట్ కు రాని పీఎం ఉండాలి. దేశ ప్రజలను కలువని పీఎం రావాలి. దేశానికి మహిళా మంత్రి లేని క్యాబినెట్ ఉండాలి. కల్వకుంట్ల కుటుంబానికి చెందిన వ్యక్తి ప్రధాని అయి ఇంట్లోనే కూర్చొని దేశవ్యాప్తంగా అన్ని రకాల వ్యాపారాలు చేయాలి. అందుకే దేశంలో అత్యధిక మెజార్టీ ఎంపీ సీట్లను బీఆర్ఎస్ గెలవాలి" అని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం జరిగే 'వందే భారత్' రైలు ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ ను కేంద్రం ఆహ్వానించిందని, హాజరవడం అనేది కేసీఆర్ విజ్ఞతకే వదిలేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఈ రైలును వర్చువల్ గా ప్రధాని మోడీ ప్రారంభిస్తారని చెప్పారు. ఈసందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే సభకు తరలిరావాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### చదువుకున్న అజ్ఞాని కేటీఆర్

ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. ప్రధాని మోడీని కేటీఆర్ విమర్శించడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మోడీని విమర్శించడం అంటే సూర్యునిపై ఉమ్మేసినట్లేనని హెచ్చరించారు. "కేటీఆర్ లా తండ్రిని, కుటుంబాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యేనో, మంత్రినో కాలేదు...కింది స్థాయి నుంచి కష్టపడి ఈ స్థాయికి వచ్చాను" అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. "కనీస గౌరవ మర్యాదలు లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారు. కేటీఆర్ చదువుకున్నోడు..విజ్ఞానవంతుడని అనుకున్నాను. కాని కేసీఆర్ కన్నా దిగజారి మాట్లాడుతుండు. మిడి మిడి జ్ఞానంతో తప్పుడు విమర్శలు చేస్తున్న కేటీఆర్ కు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు" అని ఆయన తేల్చి చెప్పారు. చదువుకున్న అజ్ఞాని కేటీఆర్ అని ధ్వజమెత్తారు. కేటీఆర్ కాదు...కేసీఆరే రాజీనామా లేఖతో ముందుకు వస్తే కేంద్రం తెలంగాణకు ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఇంతకు ముందు తమ పార్టీ అధ్యక్షుడు కూడా చెప్పారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# శూన్య హస్తమే ఎనిమిదేళ్లుగా ఎంతో చేశాం



- తెలంగాణ ప్రగతికి ఈ బడ్జెట్‌లోనైనా సహకరించాలి
- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు మంత్రి కేటీఆర్ లేఖ

ఈనాడు - హైదరాబాద్

రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి వినూత్నమైన పారిశ్రామిక విధానాలతో అద్భుతమైన పారిశ్రామిక ప్రగతిని సాధిస్తున్న తెలంగాణపై ఇకనైనా వివక్షను వీడాలని, రాష్ట్రం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, కొత్త ప్రాజెక్టులను మంజూరు చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖల మంత్రి కేటీ రామారావు కోరారు. గత ఎనిమిదేళ్లుగా ప్రతి బడ్జెట్ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి ప్రోత్సాహకంగా దక్కాల్సిన నిధుల గురించి అనేక సార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసినా, చెప్పుకోదగ్గ ఆర్థిక సహాయమేదీ అందలేదన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తన చివరి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందున రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధికి దోహదపడే పలు అంశాలపై సానుకూలంగా స్పందించాలన్నారు. శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన లేఖ రాశారు. "తెలంగాణ పారిశ్రామికరంగంలో వేగంగా పురోగమిస్తోంది.

...మిగతా 2లో

- వందేభారత్ రైలు.. మోదీ సంక్రాంతి కానుక
- నా వినతితోనే విశాఖకు పొడిగింపు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ఈనాడు - హైదరాబాద్

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎనిమిదేళ్లుగా తెలంగాణకు ఎన్నో రకాల చేయూత అందిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయినా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పార్టీ నేతలు ప్రకాశ్‌రెడ్డి, ఎన్వీ సుభాష్‌లతో కలిసి శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'దేశంలో కేంద్రం లక్షన్నర వెల్‌నెస్ కేంద్రాల్ని ఏర్పాటుచేయగా అందులో 4,549 తెలంగాణలో ఉన్నాయి. నేషనల్ హెల్త్ మిషన్ కోసం రాష్ట్రానికి గత ఎనిమిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం రూ.5,550 కోట్లు ఇచ్చింది. వరంగల్‌లో కాకతీయ, ఆదిలాబాద్‌లో రిమ్స్ ఆసుపత్రులకు సూపర్‌స్పెషాలిటీ బ్లాకులు మంజూరుచేసి నిధులు అందజేసింది. తెలంగాణలో క్షయ వ్యాధి నిర్మూలనకు రూ.144 కోట్ల నిధుల్ని అందుబాటులోకి తెచ్చింది.

...మిగతా 14లో

# కేసీఆర్ వ్యాఖ్యలను ప్రజలు ఖండించాలి

**తాలిబన్ రాజ్యంగా మారుస్తారన్న వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి ధ్వజం**



- దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా కల్వకుంట్ల కుటుంబం మాట్లాడుతోంది
- కేసీఆర్ రాజీనామా పత్రంతో కేటీఆర్ వస్తే చర్చకు సిద్ధమని సంజయ్ చెప్పారు
- నేడు మోదీ వందేభారత్‌ను ప్రారంభిస్తారన్న కేంద్ర మంత్రి

సాక్షి, హైదరాబాద్: దేశాన్ని మరో తాలిబన్ రాజ్యంగా మారుస్తున్నారంటూ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా, అవమానించేలా కల్వకుంట్ల కుటుంబం మాట్లాడుతోందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ సైనికులను అవమానించారని, దేశ ఆర్థిక వ్యవస్థను పాకిస్తాన్, శ్రీలంకలతో పోల్చారని దుయ్యబట్టారు. ఇదేనా ఆయన దేశానికి ఇచ్చే గౌరవం, మర్యాద అని ప్రశ్నించారు. శనివారమిక్కడ కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ రాజీనామా పత్రాన్ని తీసుకొని కేటీఆర్ వస్తే ఆయనతో చర్చకు సిద్ధమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కేటీఆర్ మాదిరిగా

మిగతా 2వ పేజీలో ▶

# Kishan slams KCR's talk of India turning Afghan

**DC CORRESPONDENT**
**HYDERABAD, JAN. 14**

Union minister G. Kishan Reddy on Saturday denounced Chief Minister K. Chandrashekar Rao for the latter's comments that the Bharatiya Janata Party (BJP) government in the country will turn India into another Afghanistan under Taliban rule.

Addressing a press conference, Reddy said, "Rao's comments must be condemned by every Indian. It has become a habit for the Kalvakuntla family to insult the country and besmirch its image in the world."

He said, "The Kalvakuntla family insults our soldiers, our country and compares our economy to that of Pakistan and Sri Lanka. Anyone with even minimal intelligence and understanding knows that India has been peaceful, thanks to the Narendra Modi government. There are no terror explosions and no religious conflicts. Around 50,000 children went around Dal Lake in Kashmir carrying the national flag. Does this show India is turning into Afghanistan?"



Union tourism minister G. Kishan Reddy addresses the media at the BJP office. — *DC*

**THE CM'S** comments must be condemned by every Indian. It has become a habit for the Kalvakuntla family to insult the country. They insult our soldiers, our country and compares our economy to that of Pakistan and Sri Lanka.

**— G. KISHAN REDDY**
*Tourism minister*

**Page 8: Kishan mocks KCR's PM ambitions**

# ప్రతి మూడవ వారంలో
# ఉద్యోగ ప్రకటన



## యేటా 10లక్షల ఖాళీలు భర్తీ: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమమే ధ్యేయంగా మోడి సర్కారు పనిచేస్తుందని, ఇందులో భాగంగా 10లక్షల ఉద్యోగాల భర్తీని లక్ష్యంగాపెట్టుకుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తాము 10లక్షల ఉద్యోగాలభర్తీని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి నెల లక్షలఉద్యోగాల భర్తీ కోసం మూడో వారంలో ఉద్యోగ ప్రకటన ఇస్తున్నామన్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. ఈనెల 20న మరికొందరికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేస్తామని అన్నారు. ప్రజారోగ్యానికి కేంద్రం పెద్దపీట వేస్తోందని కిషన్‌రెడ్డి చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా లక్షా 50వేల వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు

>>7